క్లుప్తంగా

బీఆర్ఎస్ అభ్యర్థుల విజయం ఖాయం


ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఉదయ్‌చందర్‌రెడ్డి

భువనగిరి: భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు 50వేల మెజార్టీతో గెలుపొందడం ఖాయమని బీఆర్ఎస్ నాయకుడు చామల ఉదయ్‌చందర్‌రెడ్డి అన్నారు. ఇటీవల మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా శనివారం భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఉదయ్‌చందర్‌రెడ్డి మాట్లాడుతూ త్వరలో కాంగ్రెస్ పార్టీ నుంచి పెద్ద సంఖ్యలో యువత బీఆర్ఎస్‌లో చేరనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో చామల భానుచందర్‌రెడ్డి, మంద రఘుమారెడ్డి, ఎండీ జాకీర్, మధు, శ్రవణ్ తదితరులున్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

వలిగొండ : మండలంలోని కేర్చిపల్లికి చెందిన వివిధ పార్టీలకు చెందిన సుమారుగా 150 మంది కార్యకర్తలు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో శనివారం చేరారు.కాంగ్రెస్ లో చేరిన వారికి కుంభం అనిల్ కుమార్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బర్మ జంగయ్య, ఏనుగు జాంగా రెడ్డి, బాల రాజు, అశోక్ రెడ్డి, చిన్నం రాములు, నర్సింహా చారి, భూపాల్ రెడ్డి, బండారి లక్ష్మయ్య, లోడి శ్రీకాంత్, కాల వెంకటేష్, బర్మ స్రావం పాల్గొన్నారు.

కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

యాదగిరిగుట్ట: ఆలేరు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు బీర్ల అయిలయ్య ధీమా వ్యక్తం చేశారు. యాదగిరిగుట్ట పట్టణంలో శనివారం రాజపేట మండలం పారుపల్లి గ్రామానికి చెందిన పలువురు, ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాపోలు లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ రావుల బాలరాజు, మాజీ సర్పంచ్ వీరయ్య, పాల సంఘం చైర్మన్ తోపాటు, వివిధ పార్టీల నాయకులు వారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

తుర్కపల్లి: మండలంలోని నాగాయపల్లి తండాకు చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శంకర్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్‌నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

చౌటుప్పల్ : కాంగ్రెస్ హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నర్సింహా కోరారు. శనివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని రాజీవ్‌స్మారక భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మునుగోడులో కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలన్నారు. సమావేశంలో కేతరాజు అచ్చయ్య, ఎండీ ఖయ్యూం, పందుల రాజేష్, పల్చం శ్రీను, ఎస్‌కె.యూసుఫ్, ఊదరి నర్సింహ, సుధా, కొసునం భాస్కర్‌రెడ్డి, సత్తయ్య, రమేష్, రాంబాబు, శివ, కృష్ణ, సురేష్, నరేందర్, వసీం, యాదయ్య, ప్రవీన్, శ్రీకాంత్, వెంకటేష్ తదితరులున్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

ఆలేరురూరల్: అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని అఖిలపక్షం ఆధ్వర్యంలో సడక్ బంద్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ బోర్డును రద్దుచేసి నూతన బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం బోర్డులో పనిచేస్తున్న సభ్యులను తొలగించి కొత్త సభ్యులను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షల రద్దుకు పబ్లిక్ సర్వీస్ కమిషన్ బాధ్యత వహించి, పరీక్షలు రాసిన అభ్యర్థులకు రూ.3లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి జనార్దన్, ఉప్పలయ్య, పాల్, రమేష్, శ్రీనివాస్, రాజయ్య, శ్రీకాంత్, వెంకటేష్, మైసయ్య, అఖిల్, సత్యనారాయణ పాల్గొన్నారు.

కేసీఆర్ సభను అడ్డుకుంటాం

భువనగిరి: భువనగిరిలో ఐటీ పార్కు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయకపోతే ఈ నెల 16న జరగనున్న కేసీఆర్ సభను అడ్డుకుంటామని బీఎస్పీ రాష్ట్ర నాయకుడు బట్టు రాంచంద్రయ్య, బీసీ విద్యార్థి సంక్షేమ సంఘం నాయకుడు పల్లగోర్ల మోదిరాందేవ్ అన్నారు. శనివారం పట్టణంలోని ఎస్వీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడారు. నాయకులు కడారి అనిల్, పరమేశ్వర్, వెంకటేష్, బాలరాజు, మల్లేష్, స్వామి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం పట్టివేత

బీబీనగర్: మండలంలోని భట్టుగూడెం, జంపల్లి గ్రామాల్లోని పలు బెల్టుషాపుల్లో శనివారం బీబీనగర్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా రూ.11,750 విలువ గల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ యుగేందర్ తెలిపారు,

తీరొక్క పూల వేడుక

- బతుకమ్మ పాటలతో హోరెత్తిన గ్రామాలు
- ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు, యువతులు, చిన్నారులు

జిల్లా వ్యాప్తంగా శనివారం ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చారు. సాయంత్రం అంతా ఒక్క చోట చేరి బతుకమ్మ పాటలతో హోరెత్తించారు. యువతులు, చిన్నారులు ఆడిపాడుతూ సందడి చేశారు. అనంతరం బతుకమ్మలను చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్


యాదగిరిగుట్ట: బీసీ కాలనీలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మహిళలు


వలిగొండ: పహిల్వాన్ పురంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో రేలారే రేలా గంగా


భూదాన్‌పోచంపల్లిలో..


అడ్డగూడూరు: బతుకమ్మలు తీసుకెళ్తున్న మహిళలు


ఆత్మకూరు(ఎం): వీరులచెరువు వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు


మోత్కూరు: బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే కిశోర్‌కుమార్


రామన్నపేట: కక్కిరేణిలో బతుకమ్మ వేడుకలు..


చౌటుప్పల్: బతుకమ్మ వేడుకల్లో మహిళలు, చిన్నారులు


భువనగిరి రూరల్ : బతుకమ్మ ఆడుతున్న మహిళలు


బొమ్మలరామారం: బతుకమ్మ ఆడుతున్న మహిళలు

బతుకమ్మ ఆడిన మంత్రి

ఆలేరు రూరల్: మండలంలోని శారాజీపేట గ్రామంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శనివారం రాత్రి మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. పాలకుర్తి నియోజకవర్గం నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న క్రమంలో మంత్రి శారాజీపేట గ్రామంలో కొద్దిసేపు ఆగి బతుకమ్మ ఆడారు.




గుండాల: బతుకమ్మలు తీసుకెళ్తున్న మహిళలు


సంస్థాన్ నారాయణపురం: పుట్టపాకలో..


మోటకొండూర్ మండల కేంద్రంలో..


యాదగిరిగుట్ట రూరల్: మహబూబ్‌పేటలో..

నగదు పట్టివేత

చౌటుప్పల్: ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో చౌటుప్పల్ మండలంలోని పంతంగి టోల్‌ప్లాజా చెక్‌పోస్టు వద్ద శనివారం వాహనాల తనిఖీల్లో భాగంగా రూ.4.75లక్షల నగదు పట్టుకున్నట్లు సీఐ ఎస్. దేవేందర్ తెలిపారు. ఎలాంటి ఆధారాలు చూపకపోవడంతో నకిరేకల్‌కు చెందిన ఆర్. మంజుల నుంచి రూ.3.82లక్షలు, చౌటుప్పల్ మండలం రెడ్డిబావి గ్రామానికి చెందిన తన్నీరు శంకర్ నుంచి రూ.93వేలు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ పేర్కొన్నారు.

మోత్కూరు: మండలంలోని పొడిచేడు గ్రామ శివారులో ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా చెక్ పోస్టు వద్ద ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ.1 లక్ష నగదును పోలీసులు శనివారం స్వాధీనం చేసుకున్నారు.

ఆలేరురూరల్: ఆలేరు బైపాస్ రోడ్డులోని చెక్‌పోస్టు వద్ద విజయ్‌కుమార్ వాహనంలో రూ.51,500, ఎండీ అబ్దుల్ రహీమ్ 69,850, సయ్యద్ అఫ్జల్ రూ.1,70,000, ఆసిఫ్ పాషా వద్ద రూ.57వేల నగదును పట్టుకున్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని సాయిగోనిబావి వద్ద ఎస్ఐ రాఘవేంద్ర,, లింగారెడ్డిలు వాహనాల తనిఖీలు చేస్తుండగా జెర్పుల రాజ్‌కుమార్ వద్ద రూ. 62వేల నగదు పట్టుబడింది.

బెల్టు దుకాణాలపై దాడులు

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంతో పాటు పల్లెర్ల, పల్లెపహాడ్ గ్రామాల్లో బెల్టు దుకాణాలపై మోత్కూరు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామాల్లో బెల్టు దుకాణాల పేరుతో మద్యం అమ్మకాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఎస్ఐ రాంబాబు, సిబ్బంది వెంకటేష్, రమేష్‌రెడ్డి, కృష్ణ, రహమాన్ ఉన్నారు.

వేతనాలు చెల్లించాలి

ఆత్మకూరు(ఎం): పదోన్నతిపై జిల్లాలోని పలు తహసీల్దార్ కార్యాలయాల్లో రికార్డు అసిస్టెంట్లుగా, అటెండర్లుగా పని చేస్తున్న వీఆర్ఏల వేతనాలను వెంటనే ప్రభుత్వం చెల్లించాలని ఆ సంఘం జిల్లా కన్వీనర్ ముక్కెర్ల రవి అన్నారు. శనివారం ఆత్మకూర్ మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

బీఆర్ఎస్‌ను ఓడించాలి

అడ్డగూడూరు: యువతను మోసం చేసిన బీఆర్ఎస్‌ను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్ అన్నారు. ఈనెల 29, 30 తేదీలో ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభ కరపత్రాలను శనివారం అడ్డగూడూరు మండల కేంద్రంలో ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి బెల్లి శ్రీకాంత్, మండల నాయకులు నక్క నాగరాజు, శంకర్, నరేష్, నవీన్, ప్రభాస్ పాల్గొన్నారు.

పథకాలను ప్రతి ఓటరుకూ వివరించాలి

- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్


మాట్లాడుతున్న గాదరి కిశోర్‌కుమార్

మోత్కూరు: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రతి ఓటరుకు తెలియజేసే విధంగా కృషి చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. శనివారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో మోత్కూరు మున్సిపాలిటీ, అడ్డగూడూరు మండలాల బీఆర్ఎస్ బూత్ ఇన్‌చార్జ్‌లతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తుంగతుర్తి గడ్డపై గులాబీ జెండా ఎగిరేలా కార్యకర్తలు పని చేయాలన్నారు. ఈ నెల 29న తిరుమలగిరి పట్టణంలో జరిగే తుంగతుర్తి సమర శంఖారావం సభకు పార్టీ శ్రేణులు, ప్రజలు అత్యధిక సంఖ్యలో తరలివచ్చే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ సభ్యుడు కోటిరెడ్డి, మోత్కూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, మోత్కూరు, అడ్డగూడూరు మండలాల ఎంపీపీలు రచ్చ కల్పన, దర్శనాల అంజయ్య, జెడ్పీటీసీ సభ్యులు శారదసంతోష్‌రెడ్డి, శ్రీరాముల జ్యోతి, మండల పార్టీ అధ్యక్షులు పి.రమేష్, కె.ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు కె.యాకూబ్‌రెడ్డి, టి.మేఘారెడ్డి, మహేంద్రనాథ్, సింగిల్‌విండో చైర్మన్ కె.అశోక్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకురాలు కాసోజు శంకరమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి, రైతు బంధు మండల కోఆర్డినేటర్ సోంమల్లు, జిల్లా డైరెక్టర్ శ్రీను, నాయకులు పాల్గొన్నారు.

కష్టపడ్డ వారికి టికెట్ ఇస్తేనే క్యాడర్‌కు భరోసా


మాట్లాడుతున్న దైద రవీందర్

రామన్నపేట: పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకు టికెట్ ఇస్తేనే క్యాడర్‌కు పార్టీపై భరోసా కలుగుతుందని టీపీసీసీ మాజీ కార్యదర్శి దైద రవీందర్ అన్నారు. శనివారం రామన్నపేట మండలంలోని దుబ్బాక, మునిపంపుల గ్రామాల్లో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలపై క్యాడర్‌తో చర్చించారు. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సొంత నియోజకవర్గమైన నకిరేకల్‌లో పార్టీ అభ్యర్థిగా ఎవరిని నిలబెట్టినా కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని, పార్టీకోసం కష్టపడిన వారిన కాదని కొత్తవారిని తీసుకురావడంలో ఆంతర్యమేంటో తెలియక కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారన్నారు. పార్టీ తన సేవలను గుర్తించి టికెట్ ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో సింగిల్‌విండో చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు గాదె శోభారాణి, మాజీ సర్పంచ్ గుండాల నర్సింహ, గుండాల సతీష్, గట్టు రాములు, వెంకన్న, స్వామి, ఏటెల్లి కృష్ణ, నరేందర్, శాంతికుమార్, గట్టు బాలు, మోహన్‌బాబు, శివ, నవీన్, వినయ్, శేఖర్, సాయి పాల్గొన్నారు.

నాగారం వాసికి డాక్టరేట్

వలిగొండ : మండలంలోని నాగారం గ్రామానికి చెందిన కట్ట శేఖర్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో సంస్కృతం సబ్జెక్ట్‌లో చేసిన పరిశోధనకుగాను శనివారం డాక్టరేట్ పట్టా పొందారు.

ఇంద్రపాలనగరం వాసికి..

రామన్నపేట: మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ మల్లేశం బీఎన్‌శాస్త్రి బయోగ్రాఫికల్ స్టడీపై చేసిన పరిశోధనకుగాను ఉస్మానియా విశ్వవిద్యాలయం పీహెచ్‌డీ ప్రదానం చేసింది.

దుప్పట్ల పంపిణీ

మోత్కూరు: మండలంలోని పాటిమట్ల గ్రామంలో రాజమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఫౌండేషన్ ఎడ్యుకేషన్ సెంటర్ పిల్లలకు దుప్పట్లు, పండ్లు, వారి తల్లులకు దసరా పండుగ సందర్భంగా శనివారం చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు ఉదయ్‌రెడ్డి, ప్రతినిధులు నాగప్రసాద్, హరిత, సర్వారెడ్డి, వలంటీర్స్ సింధూరెడ్డి, శ్రీజ, కీర్తి, స్ఫూర్తి పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయాలి

భూదాన్‌పోచంపల్లి: భువనగిరిలో 16వ తేదీన జరిగే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలని ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి కోరారు. శనివారం భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్ యాదవ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, పీఏసీఎస్ చైర్మన్ కె. భూపాల్‌రెడ్డి, కోట మల్లారెడ్డి, చిట్టిపోలు శ్రీనివాస్, రావుల శేఖర్‌రెడ్డి, తడక రమేశ్, బత్తుల శ్రీశైలం, సార బాలయ్య, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పాటి సుధాకర్‌రెడ్డి, సీత వెంకటేశం, చిల్వేరు బాలనర్సింహ, బందారపు లక్ష్మణ్, మల్లేశ్, పీసర్ల మహిపాల్‌రెడ్డి, కౌన్సిలర్ చక్రపాణి పాల్గొన్నారు.

యాదాద్రి ప్రధానార్చకుడిపై చర్యలు తీసుకోవాలి


రాస్తారోకో చేస్తున్న యాదగిరిపల్లి గ్రామస్తులు

యాదగిరిగుట్ట: యాదగిరిపల్లి సమీపంలో ఉన్న శ్రీహయగ్రీవస్వామి వారి ఆలయం పక్క నుంచి శ్మశాన వాటికకు వెళ్లే సీసీరోడ్డును యాదాద్రి దేవస్థాన ప్రధాన అర్చకుడు నల్లంథీఘల్ లక్ష్మీనరసింహాచార్యులు, ఆయన కుమారులు జేసీబీలతో రాత్రికి రాత్రే ధ్వంసం చేశారని యాదగిరిపల్లి వాసులు శనివారం రాస్తారోకో నిర్వహించారు. వారు మాట్లాడుతూ యాదగిరిగుట్ట నుంచి వంగపల్లికి వెళ్లే ప్రధాన రహదారి నుంచి శ్మశాన వాటికకు వెళ్లేందుకు సీసీ రోడ్డును జెడ్పీ నిధులతో నిర్మించారని తెలిపారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు సంబంధించి స్థానిక పోలీస్ స్టేషన్‌లో సైతం ఫిర్యాదు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కాటంరాజు, గ్రామస్తులు మిట్ట వెంకటయ్య, సీస కృష్ణ, పాపట్ల నరహరి, శ్రీనివాస్‌గౌడ్, రామనర్సయ్య, ఆకుల గణేష్, భాస్కర్, ర్యాకల రాజు, రాంచందర్, ఎస్.కృష్ణ తదితరులున్నారు.

కాంగ్రెస్‌తోనే యువతకు ఉపాధి అవకాశాలు


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. రామన్నపేట మండలంలోని బోగారంలో ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన జన్మదిన వేడుకకు ఆయన హాజరయ్యారు. అనంతరం కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, సామాన్య ప్రజల ఆకాంక్షలను నెరవేస్తుందన్నారు. ఆరు గ్యారెంటీలను ప్రతి గడపకు వివరించి కాంగ్రెస్ గెలుపుకోసం కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సిరిగిరెడ్డి నర్సిరెడ్డి, పున్న రమేష్, నల్ల వెంకట్‌రెడ్డి, మంచిరాజు శరత్‌చందర్, గోదాసు పృథ్వీరాజ్, పూస బాలనర్సింహ, వనం చంద్రశేఖర్, మిర్యాల మల్లేశం, గంపల రామచంద్రారెడ్డి, చిల్లర కైలాసం, మదూరి జ్యోతి, గాదె శోభారాణి, కూనూరు గోపాల్, అయ్యాడపు నర్సిరెడ్డి, కేస కిరణ్, మల్లెబోయిన శోభన్‌బాబు పాల్గొన్నారు.

ప్రవళికకు నివాళి


కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న నాయకులు

భువనగిరిటౌన్: గ్రూప్–2 పరీక్ష వాయిదా పడడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న ప్రవళిక చిత్రపటానికి భువనగిరి పట్టణంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. కార్యక్రమంలో లక్ష్మీకృష్ణ, కుక్కదుగు సోమయ్య, పిట్టల బాలరాజ్, తాడూరి నర్సింహ, తాయిర్, శ్రీలత, రాములు, నక్కల ఆదినారాయణ, భువనగిరి వెంకటరమణ, కాలేరు వినోద్, బెండ శ్రీకాంత్, సలావుద్దీన్, అబెద్ అలీ, ఎడమ ప్రవీణ్, రఘుబాబు శ్యామ్, నరేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'ప్రవళికది ప్రభుత్వ హత్యే'

వలిగొండ: ఉద్యోగం కోసం ఎదురుచూసి ఆత్మహత్య చేసుకున్న ప్రవళికది.. ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే అని యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి చేగూరి బాలు ఆరోపించారు. శనివారం ఆయన వలిగొండలో విలేకరులతో మాట్లాడారు. ప్రవళిక కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో నిరసన

చౌటుప్పల్ : ప్రవళిక ఆత్మహత్యకు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో శనివారం బీఎస్పీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ ఇంచార్జీ అందోజు శంకరాచారి మాట్లాడుతూ మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం ఉద్యోగంతోపాటు 50లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా కేటాయించాలన్నారు. కార్యక్రమంలో సుభాష్‌చంద్రబోస్, ముస్కు నర్సింహ్మా, పల్లె లింగస్వామి, వినోద్‌కుమార్, కృష్ణ, లింగస్వామి, నర్సింహ, బుగ్గ రాములు, రమేష్, నితీష్ ఉన్నారు.

ప్రభుత్వ విప్‌ను విమర్శించే స్థాయి బీర్ల అయిలయ్యకు లేదు

యాదగిరిగుట్ట రూరల్: ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, యాదగిరిగుట్ట పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డిని విమర్శించే స్థాయి కాంగ్రెస్ నేత బీర్ల అయిలయ్యకు లేదని బీసీ సెల్ మండల అధ్యక్షుడు కవిడె మహేందర్ అన్నారు. శనివారం యాదగిరిగుట్ట మండలంలోని బాహుపేట గ్రామంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు ఆరె శ్రీనివాస్ గౌడ్, పాల సంఘం చైర్మన్ పెద్దిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆరె ప్రశాంత్ గౌడ్, రాజు గౌడ్, పంజాల సురేష్, ఏఎంసీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, శ్రీనివాస్, నర్సింహుల పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్

బొమ్మలరామారం: యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బొమ్మలరామారం మండలంలోని మర్యాల గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు దేశెట్టి చంద్రశేఖర్ నియామకమయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్ శనివారం స్థానికంగా నియామకపత్రం అందజేశారు.

ఫొటో, వీడియోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సాయి కుమార్

బొమ్మలరామారం: ఫొటో, వీడియోగ్రాఫర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా దాసరి సాయి కుమార్ యాదవ్ ఎన్నికయ్యారు. శనివారం బొమ్మలరామారం మండల కేంద్రంలో నిర్వహించిన అసోసియేషన్ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘం ప్రధాన కార్యదర్శిగా పర్రె సాయిప్రసాద్, కోశాధికారి దాసారం శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా జోగు బాలకిషన్‌లు ఎన్నికయ్యారు.

సంక్షిప్త సమాచారం

ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలి

రామన్నపేట: ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలని తెలుగుదేశం పార్టీ రైతు విభాగం పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు తాళ్లపల్లి సత్తిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు. వరికోతలు మొదలై పక్షంరోజులు దాటినా ధాన్యం కొనుగోళ్ల ప్రకియ ప్రారంభించక పోవడంతో రైతులు అసోకర్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు.

ఐకేపీ సెంటర్లు ప్రారంభించాలి

భువనగిరి రూరల్: గత 15 రోజులుగా వరికోతలు కొనసాగుతున్నాయని, ఐకేపీ సెంటర్లు ఏర్పాటు చేయాలని పాడిపంట జిల్లా సమాఖ్య అధ్యక్షుడు మొలుగు లక్ష్మయ్య కోరారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐకేపీ సెంటర్లు తెరవకపోవడంతో రైతులు తక్కువ ధరకు ధాన్యం అమ్ముకుంటూ తీవ్రంగా నష్టపోతున్నారన్నారు.

బంద్‌ను విజయవంతం చేయాలి

భువనగిరిటౌన్: ఈ నెల 16న చేపట్టే బంద్‌ను విజయవంతం చేయాలని శివసేన నాయకుడు పూస శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం భువనగిరి పట్టణంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ సభను అడ్డుకుంటామని తెలిపారు. భువనగిరి పట్టణంలో 4,600 మందికి డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని, భువనగిరి పట్టణంలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయాలన్నారు.

ఆలేరులో బీజేపీ జెండా ఎగురవేస్తాం

యాదగిరిగుట్ట: ఆలేరు గడ్డపై బీజేపీ జెండాను ఎగురవేస్తామని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు మాజీ ఎంపీపీ పల్లెపాటి సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పథకాలను ప్రజలకు వివరించేందుకు ప్రతి కార్యకర్త నియోజకవర్గంలో విస్తృతంగా ఇంటింటికి తిరగాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ పాలనను, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న అంశాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత బీజేపీ కార్యకర్తలపై ఉందని తెలిపారు.

ప్రజాసమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

తుర్కపల్లి: నియోజకవర్గ ప్రజల సమస్యలు తీర్చడానికి ప్రభుత్వ విప్ గొంగిడి సునీత ప్రజా దర్బార్ ఏర్పాటు చేశారని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గట్టు తేజస్వినిఖిల్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన యూత్‌కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వ విప్ గొంగిడి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మాదాపూర్ ఉపసర్పంచ్ సీతరాజు, ఆలేరు నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు క్రాంతి, లక్ష్మణ్ సోషల్ మీడియా కన్వీనర్ శ్రీకాంత్, ఐలేష్‌యాదవ్ పాల్గొన్నారు.

బీసీ అభ్యర్థులు లేనిచోట నోటాకు ఓటు వేయాలి

భువనగిరి: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులు పోటీ చేసే ప్రాంతంలో వారికి ఓటు వేయాలని, బీసీలు లేనిచోట నోటాకు ఓటెయ్యాలని మాజీ ఎమ్మెల్యే శ్రీరాములు కోరారు. నేత మేతా పద్మశాలీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం భువనగిరి పట్టణంలోని ఎస్వీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పద్మశాలీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ భువనగిరి శ్రీనివాస్ నేత, నిజాం కళాశాల ప్రొఫెసర్ తడక యాదగిరి, తిరందాసు ధనుంజయ్య, మాజీ వల్లందాసు అదినారాయణ, పరమేశ్వర్, కృష్ణ, బాలరాజు, పురుషోత్తం, వెంకటేశం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

చౌటుప్పల్: మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లందగిరి భీమయ్య తండ్రి ఇటీవల మృతిచెందాడు. రాజీవ్ స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రూ.15వేల ఆర్థికసాయం అందజేశారు.